పాతబస్తీలో మళ్లీ పతంగ్ జోరు!



- సత్తా చాటిన మజ్లిస్ పార్టీ
- ఉనికిని కోల్పోతున్న ప్రధాన పార్టీలు
- తలకిందులైన మజ్లిసేతర పార్టీల అంచనాలు

చార్మినార్: పాతబస్తీలో మజ్లిస్ పార్టీ మరోసారి తన సత్తాను చాటుకోవడంతో మజ్లిసేతర పార్టీలన్ని కంగుతిన్నాయి. ఈసారి తమకే విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయని భావించిన మజ్లిసేతర పార్టీల అభ్యర్థులు కొంతమంది కనీసం డిపాజిట్లు కూడా దక్కించుకోలేక పోయారు. మజ్లిస్ పార్టీని బీజేపీ అభ్యర్థులు దీటుగా ఎదుర్కొన్నారు. చార్మినార్ నియోజకవర్గం నుంచి మజ్లిస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన మీర్ జుల్ఫీకర్ అలీ, చాంద్రాయణగుట్ట నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ, బహదూర్‌పురా నుంచి మహ్మద్ ముబీన్, యాకుత్‌పుర్ నుంచి జాఫర్ హుస్సేన్ మేరాజ్, నాంపల్లి నుంచి మజీద్ హుస్సేన్, కార్వాన్ నుంచి కౌసర్ మొహినుద్దీన్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. చార్మినార్‌లో బీజేపీ అభ్యర్థి మెఘారాణి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహ్మద్ ముజీబుల్లా షరీఫ్‌లు మజ్లిస్ పార్టీని దీటుగా ఎదుర్కొన్నప్పటికీ.. బీఆర్ఎస్ పార్టీ పోటీ ఇక్కడ నామమాత్రంగా కనిపించింది.

పాతబస్తీలో మజ్లిస్ విజయ దుందుభి..

చార్మినార్, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పురా, యాకుత్‌పుర్, నాంపల్లి, కార్వాన్, మలక్‌పేట్ తదితర నియోజకవర్గాలన్ని మజ్లిస్ పార్టీకి కంచుకోటగా నిలిచాయి. గత ఎన్నికల్లో కూడా మజ్లిస్ పార్టీ ఆశించిన స్థాయిలో స్థానాలను దక్కించుకున్నప్పటికీ.. పాతబస్తీలో మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఫలితాలు కూడా వెలువడుతాయని భావించారు. సామాజిక దృక్పథం..అభివృద్ధి..సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలు తెరపైకి వచ్చి ఫలితాలు తారుమారవుతాయని అనుకున్నారు. అయితే మజ్లిసేతర పార్టీలు అనుకున్నట్లుగా ఫలితాలు వెలువడలేదు.

కంగుతిన్న మజ్లిసేతర పార్టీలు..

ఈ ఎన్నికల్లో మజ్లిసేతర పార్టీలు ఫలితాలను చూసి కంగు తిన్నారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ తదితర పార్టీల అభ్యర్థులు మజ్లిస్ పార్టీ కంచుకోటను కదలించలేకపోయారు. మజ్లిస్ పార్టీని ఓడించడానికి చేసిన ప్రయత్నాలన్ని బెడిసికొట్టాయి. ఎన్నికల సమీకరణాలన్ని మారిపోయాయి. ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల ఓట్లు చీలిపోతే తమదే విజయమని భావించిన జాతీయ పార్టీల అభ్యర్థులకు సైతం చుక్కెదురయ్యింది. పాతబస్తీలో బీఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. పాతబస్తీలో తమ ఉనికిని కాపాడుకోవాలని చేసిన ఆర్భాటాలన్ని అబాసుపాలయ్యాయి.

కార్వాన్‌లో పుంజుకున్న బీజేపీ...

గోల్కొండ: కార్వాన్ నియోజకవర్గంలో ఈసారి బీజేపీ బలం పుంజుకుంది. ఆ పార్టీ అభ్యర్థి టి.అమర్‌సింగ్ గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ తరపున పోటీ చేశారు. ఈసారి కూడా బీజేపీ మళ్లీ ఆయననే రంగంలోకి దింపింది. అయితే గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఈసారి బీజేపీ 40 వేల పైచిలుకు ఓట్లు సాధించి తన సత్తాను చాటింది. గతంలో పోలైన ఓట్ల కంటే ఈసారి ఆ పార్టీ సుమారు 14 వేల ఓట్లు ఎక్కువ సాధించింది. ఓడినా పలువురు బీజేపీ నాయకులు రాష్ట్రంలో బీజేపీ సీట్లు పెరగడంతో పాటు కార్వాన్‌లో ఓటు బ్యాంకు పెరగడంపై సంతృప్తి చెందుతున్నారు.

ఎన్నికల లెక్కింపులో కాంగ్రెస్, ఎంఐఎం మధ్యనే పోటీ..

నాంపల్లి: నాంపల్లి నియోజకవర్గంలో ఎన్నికల కౌంటింగ్ కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ ఖాన్, ఏఐఎంఐఎం అభ్యర్థి మాజిద్ హుస్సేన్‌ల మధ్యనే పోటాపోటీగా కొనసాగింది. 14 టేబుళ్లలో మొత్తం 21 రౌండ్లు కౌంటింగ్ చేశారు. కాగా 1,2,4,8,9,12,13,15,18,19, రౌండ్లలో ఫిరోజ్ ఖాన్ ఆధిక్యాన్ని ప్రదర్శించగా 3,4,5,6,7,10,11,14,20,21,16,17 రౌండ్లలో ఏఐఎంఐఎం అభ్యర్థి మాజిద్ హుస్సేన్ ఆధిక్యతను కనబరిచారు. ఏ రౌండును లెక్కించినా ఏ ఒక్కరికి అధిక మెజార్టీ రాలేదు. ప్రతి రౌండులో బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ మూడవ స్థానంలో, బీజేపీ అభ్యర్థి జేఎల్.రాహుల్‌చంద్ర నాల్గవ స్థానంలో నిలుస్తూ వచ్చారు. 63-నాంపల్లి నియోజకవర్గం విధాన సభ స్థానాన్ని భర్తీ చేయుటకు 34 మంది నామినేషన్ వేయగా ప్రధాన పార్టీలకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం మినహా మిగతా పార్టీలకు చెందిన అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల్లో ప్రధాన పోటీని చూపలేకపోయారు. ఈ ఎన్నికల్లో నోటాకు 542 ఓట్లు మాత్రమే వచ్చాయి. జాతీయ పార్టీ బీఎస్పీ అభ్యర్థి మౌలానా షఫీ మసూదీకి 274 ఓట్లు మాత్రమే వచ్చాయి. తొలుత ఉదయం 8 గంటలకే బ్యాలెట్ ఓట్లను కౌంటింగ్ చేసినా చివరి వరకు ఫలితాలను ప్రకటించలేదు. ప్రారంభంలో ఓట్ల లెక్కింపు కొంత ఆలస్యంగా జరిగినా అధికారులు ఎప్పటికప్పుడు ఫలితాలను వెల్లడించడంలో జాప్యం చేశారు. సాయంత్రం 4.30 గంటలకే 21 రౌండ్లు పూర్తయినా మీడియాకు మాత్రం 14వ రౌండు వరకే ఫలితాలను ఇచ్చారు. అప్పటికే కౌంటింగ్ కేంద్రంలోని ఎంఐఎం పార్టీకి చెందిన కొందరు ఏజెంట్లు బయటకు వచ్చి నినాదాలు చేయడంతో అందరూ విస్తుపోయారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి లావణ్య అధికారిక ప్రకటన చేయక ముందే అక్కడ ఉండే ఎంఐఎం నేతలు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. బ్యాలెట్ ఓట్లలో కాంగ్రెస్ పార్టీకి 260 ఓట్లు రాగా, ఎంఐఎంకు 132 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్‌కు 42, బీజేపీకి 53 వచ్చాయి.

బహదూర్‌పురాలో మహ్మద్ మోబీన్ విజయం..



మహ్మద్ మోబీన్

బహదూర్‌పురా: బహదూర్‌పురా నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ అభ్యర్థి మహ్మద్ మోబీన్ ఘనంగా విజయం సాధించారు. బహదూర్‌పురా నియోజకవర్గంలో మజ్లిస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మహ్మద్ మోబీన్ 89,451 ఓట్లు సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మీర్ ఇనాయత్ అలీ బాక్రీ 22,426 ఓట్లు సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిపాటి రాజేశ్ కుమార్ 14,478 ఓట్లు సాధించగా.. బీజేపీ అభ్యర్థి వై.నరేశ్ 11,621 ఓట్లు సాధించారు. బహదూర్‌పురా నియోజకవర్గంలో 1,43,758 ఓట్లు పోలయ్యాయి. ఒక ఓటు తిరస్కరణకు గురైంది. గతంలో నాలుగో స్థానానికి పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ఈసారి మూడో స్థానంలో నిలిచింది.

చార్మినార్‌లో మీర్ జుల్ఫీకర్ అలీ విజయం



మీర్ జుల్ఫీకర్ అలీ

చార్మినార్: చార్మినార్ నియోజకవర్గం నుంచి మజ్లిస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన మీర్ జుల్ఫీకర్ అలీ 49101 ఓట్లు సాధించగా.. బీజేపీ అభ్యర్థి మెఘారాణి 26249 ఓట్లు సాధించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముజీబుల్లా షరీఫ్ 10898 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి సలావుద్దీన్ లోధీ 8874 ఓట్లు సాధించి డిపాజిట్లు దక్కించుకోలేక పోయారు. 2018లో సైతం బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ సలావుద్దీన్ లోధీ నాలుగో స్థానంలో నిలిచి డిపాజిట్లు దక్కించుకోలేకపోయారు. ఇక్కడ 97826 ఓట్లు పోలయ్యాయి.

కార్వాన్‌లో మజ్లిస్ విజయఢంకా..



కౌసర్ మోహియుద్దీన్

గోల్కొండ: కార్వాన్ నియోజకవర్గం నుంచి మజ్లిస్ అభ్యర్థి కౌసర్ మోహియుద్దీన్ హ్యాట్రిక్ విజయం సాధించారు. ఆయన సమీప ప్రత్యర్థి బీజేపీకి చెందిన టి.అమర్‌సింగ్‌పై 20,311 ఓట్లతో గెలుపొందారు. మజ్లిస్ అభ్యర్థికి 71,254 ఓట్లు రాగా, బీజేపీకి చెందిన టి.అమర్‌సింగ్‌కు 40,943 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి మిత్ర కృష్ణకు 27,072 ఓట్లు, కాంగ్రెస్‌కు చెందిన అభ్యర్థి ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హాజీరికి 16,322 ఓట్లు వచ్చాయి. ఆయన మాసబ్ ట్యాంక్‌లోని ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో ఎన్నికల అధికారుల నుంచి విజయ ధ్రువీకరణ పత్రం అందుకున్నారు.

యాకుత్‌పురాలో మహ్మద్ మేరాజ్ హుస్సేన్ గెలుపు



మేరాజ్ హుస్సేన్

గౌలిపురా: యాకుత్‌పురా నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ అభ్యర్థి మహ్మద్ మేరాజ్ హుస్సేన్ ఘనంగా విజయం సాధించారు. యాకుత్‌పురా నియోజకవర్గం నుంచి మజ్లిస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మహ్మద్ మేరాజ్ హుస్సేన్ 46,153 ఓట్లు సాధించి విజయం సాధించాడు. ఎంబీటీ అభ్యర్థి మహ్మద్ అంజదుల్లా ఖాన్‌కు 35,275 ఓట్లు సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.రవి రాజ్‌కు 6,954 ఓట్లు సాధించగా.. బీజేపీ అభ్యర్థి ఎస్.వీరేంద్ర బాబు యాదవ్‌కు 22,354 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్ రెడ్డి 15,516 ఓట్లు సాధించారు. యాకుత్‌పురా నియోజకవర్గంలో 1,36,252 ఓట్లు పోలయ్యాయి.

గోషామహల్‌లో రాజాసింగ్‌కు హ్యాట్రిక్..



రాజాసింగ్

అబిడ్స్: గోషామహల్‌లో బీజేపీ అభ్యర్థి రాజాసింగ్ 21,457 వేల ఓట్ల విజయంతో హ్యాట్రిక్ సాధించాడు. మొత్తం 1,48,259 ఓట్లు పోలవ్వగా రాజాసింగ్‌కు 70182 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ బిలాల్‌కు 58,725 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి మొగిలి సునీతారావు 6,265 ఓట్లు పొందింది. రాజాసింగ్ 2014లో దివంగత మంత్రి ముఖేష్‌గౌడ్‌పై విజయం సాధించగా, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రేమ్‌సింగ్ రాథోడ్‌పై దాదాపు 18 వేల ఓట్లతో విజయం సాధించారు. ముచ్చటగా మూడో సారి బీజేపీలో నగరం నుంచి ఏకైక ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ పొందాడు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ కేవలం గోషామహల్ లోనే విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో నగరంలో ఏకైక ఎమ్మెల్యేగా రాజాసింగ్ పొంది రికార్డు సృష్టించాడు.

చాంద్రాయణగుట్టలో అక్బరుద్దీన్‌కు డబుల్ హ్యాట్రిక్ ...



అక్బరుద్దీన్ ఒవైసీ

చాంద్రాయణగుట్ట: చాంద్రాయణగుట్ట ఎంఐఎం పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ వరుసగా ఆరోసారి విజయం సాధించి డబుల్ హ్యాట్రిక్ సాధించారు. ఈ ఎన్నికల్లో అక్బరుద్దీన్ ఒవైసీ సమీప బీఆర్ఎస్ అభ్యర్థిపై 81,660 ఓట్ల మెజార్టీ రాబట్ట గలిగారు. నిజాం కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించిన ఓట్ల లెక్కింపులో ఒక్క రౌండ్ మినహా అన్ని రౌండ్లలోనూ భారీ ఆధిక్యాన్ని కనబరిచారు. మొత్తం 1,53,787 ఓట్లలో అక్బరుద్దీన్‌కు 99,776 ఓట్లు, బీజేపీ అభ్యర్థి కౌడీ మహేందర్‌కు 16,414, కాంగ్రెస్ అభ్యర్థి బోయ నగేష్‌కు 14,589, బీఎస్పీ అభ్యర్థి రాంచరణ్ దాస్‌కు 362, బీఆర్ఎస్ అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డికి 18,116 ఓట్లు దక్కాయి. కాగా గత ఎన్నికల్లో అక్బరుద్దీన్‌కు 80,264లు ఓట్లు రాగా.. ఈసారి ఆ మెజార్టీ 81,660కి పెరగడం విశేషం. అనంతరం ఆర్వో సూర్యప్రకాష్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీకి ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

నాంపల్లిలో మాజిద్ హుస్సేన్ విజయం



మాజిద్ హుస్సేన్

నాంపల్లి: నాంపల్లిలో ఏఐఎంఐఎం అభ్యర్థి మాజిద్ హుస్సేన్ 62,063 ఓట్లు సాధించగా, కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ ఖాన్ 59,888 ఓట్లు సాధించారు. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్‌కు 15,378 ఓట్లు, బీజేపీ అభ్యర్థి జేఎల్.రాహుల్‌చంద్ర 11,163 ఓట్లు సాధించారు. 2175 మెజార్టీతో ఏఐఎంఐఎం అభ్యర్థి మాజిద్ హుస్సేన్ గెలుపొందారు. నాంపల్లి నుంచి ఫిరోజ్ ఖాన్ నాలుగు పర్యాయాలు బరిలోకి దిగినా రెండవ స్థానానికే పరిమితం అవుతూ వచ్చారు. పీఆర్పీ నుంచి ఒకసారి, టీడీపీ నుంచి ఒకసారి, కాంగ్రెస్ నుంచి రెండు పర్యాయాలు పోటీ చేశారు. నియోజకవర్గంలో మొత్తం 3,32,764 ఉండగా 1,51,597 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ నుంచి మొదటిసారి బరిలోకి దిగిన జేఎల్ రాహుల్‌చంద్ర నాల్గవ స్థానానికి పడిపోయారు. 2018, 2023వ సంవత్సరం ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి బరిలోకి దిగిన సీహెచ్. ఆనంద్ కుమార్‌గౌడ్ మూడవ స్థానంలోనే నిలిచారు.

'ప్రజా తీర్పును శిరసా వహిస్తా'



నందకిశోర్ వ్యాస్ బిలాల్

అబిడ్స్: గోషామహల్‌లో ప్రజల తీర్పును శిరసా వహిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. కౌంటింగ్ అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..తాను ఓటమి చెందినప్పటికీ ప్రజల మధ్యలో ఉంటూ నిరంతరం ప్రజా సేవకు కృషి చేస్తానన్నారు. ప్రజా స్వామ్యంలో గెలుపు, ఓటములు సహజమన్నారు. ప్రజా సేవ చేయడమే తన ఉద్దేశమన్నారు. పదేళ్లుగా బీజేపీ ఎలాంటి అభివృద్ధి చేయకపోయినా బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా అభివృద్ధి చేశామన్నారు. ప్రజల అభివృద్ధి కోసమే అహర్నిశలు కృషి చేస్తానని నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు.

'ప్రజా తీర్పును అంగీకరిస్తున్నా'



ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హాజరీ

గోల్కొండ: ప్రజా తీర్పును అంగీకరిస్తున్నాని కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హాజరీ అన్నారు. ఆదివారం తన ఓటమి అనంతరం ఆయన కార్వాన్‌లో మాట్లాడారు. కార్వాన్‌లో తమకు పట్టున్న ప్రాంతాల్లో మజ్లిస్, బీజేపీలు ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ప్రజలను ప్రలోభ పెడుపెట్టడం వల్లే తాను ఓటమిపాలయ్యానని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్పును కోరుకున్నారని అందువల్లే రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఆయన అన్నారు. తాను ఓడినా ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

సంగం శ్రీరాముడిని దర్శించుకున్న నారాయణ్‌ఖేడ్ ఎమ్మెల్యే



లంగర్‌హౌస్: నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందిన నీలం సంజీవరెడ్డి ఆదివారం రాత్రి లంగర్‌హౌస్ సంగంలోని శ్రీరామ చంద్రుడిని దర్శించుకున్నారు. ఆదివారం విజయం సాధించిన అనంతరం ఆయన నగరంలోని జానకీ సమేత వీరవెంకట విజయరాఘవ స్వామి ఆలయానికి వచ్చారు. పీఠాధిపతి రాహుల్‌దాస్ బాబా ఆధ్వర్యంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



సర్టిఫికెట్ అందుకుంటున్న చార్మినార్ మజ్లిస్ అభ్యర్థి



విక్టరీ చూపిస్తున్న మహ్మద్ మోబీన్



అక్బరుద్దీన్ ఒవైసీకి ఎన్నిక ధృవీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఆర్వో



విజయ ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కార్వాన్ మజ్లిస్ అభ్యర్థి కౌసర్ మోహినుద్దీన్



విక్టరీ చిహ్నం చూపిస్తున్న రాజాసింగ్, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్

బీజేపీ నాయకుల సంబురాలు



రాజాసింగ్‌తో విజయ్‌కుమార్



సంబరాల్లో భీష్మ ఓం ప్రకాష్ తదితరులు



గోషామహల్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి రాజాసింగ్ గెలుపుతో బీజేపీ కార్యకర్తల్లో నూతనోత్సాహం పెంపొందింది. బీజేపీ నేతలు కాషాయం జెండలు చేతబూని బాణాసంచాలు పేల్చుతూ నియోజకవర్గమంతా సంబరాలు నిర్వహించారు.

కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవాలు

గోల్కొండ: రాష్ట్రంలో కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్ సాధించడంతో ఆ పార్టీ నాయకులు ఆదివారం రింగ్ రోడ్ వద్ద విజయ సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడు కురాకుల కృష్ణ మాట్లాడుతూ.. సమర్థవంతంగా పాలించే సత్తా కాంగ్రెస్‌కు ఉందని ప్రజల నమ్మకానికి ఈ విజయం స్పష్టం చేస్తుందన్నారు. దేశంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో ప్రభుత్వ మార్పుకు తెలంగాణ ఎన్నికలు సంకేతనం అని ఆయన అన్నారు. చంటిబాబు, ఎం.రఘుపాల్‌రెడ్డి, ఏ.చంద్రశేఖర్, రాములు, హమీద్‌ఖాన్ తదితరులున్నారు.

పాతబస్తీలో..

చార్మినార్: రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా గ్రేటర్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పాతబస్తీలో సంబరాలు జరిగాయి. లాల్ దర్వాజా మోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాలను చేతుల్లో పట్టుకుని మిఠాయిలు పంచి పెట్టారు.

గోషామహల్‌లో..

అబిడ్స్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గోషామహల్‌లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేశారు. సీకే మూర్తి, రాజు, పాండు, బుచ్చికాక ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. రాజుల పాలన పోయి ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, ఆకాష్, కృష్ణ, సంజీవ్, నర్సింహ, శ్రీను, అరుణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయం ప్రజా విజయం..

కాంగ్రెస్ విజయం ప్రజల విజయమని తెలంగాణ ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఆదిల్ షరీఫ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆదిల్ షరీఫ్ ఆధ్వర్యంలో గాంధీభవన్ పరిసరాల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పదేళ్ల తెలంగాణ దొరల పాలన అంతమైందన్నారు. ప్రతి ఒక్కరూ సచివాలయానికి, ప్రగతిభవన్‌కు నేరుగా వెళ్లే ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చిందన్నారు. కోశాధ్యక్షుడు ఆర్.డి.చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్ యాదవ్, ఎల్.డి.పాల్, మల్లేష్ గౌడ్, సయ్యద్ ఇస్లాముద్దీన్ పాల్గొన్నారు.

మామిడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో..

గౌలిపురా: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ సాధించడంపై ఆదివారం రాత్రి ఉప్పుగూడ రైల్వే స్టేషన్ వద్ద మామిడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. చాంద్రాయణగుట్ట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బోయ నగేశ్, టీపీసీ సెక్రటరీ అల్లం భాస్కర్, ముత్యం యాదవ్, డల్లు శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంబురాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు సీకే.మూర్తి, రాజు తదితరులు



విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన ఆదిల్ షరీఫ్



లాల్ దర్వాజా మోడ్ వద్ద..



రింగ్ రోడ్ వద్ద .. కాంగ్రెస్ నాయకుడు కృష్ణ



ఉప్పుగూడ రైల్వే స్టేషన్ వద్ద..

వైభవంగా పల్లకీ ఊరేగింపు



లంగర్‌హౌస్: అయ్యప్ప నామస్మరణతో లంగర్‌హౌస్ ప్రాంతం మార్మోగింది. గురుస్వామి కుంచారపు రవీందర్, లావణ్య దంపతులు, అనుసూజ గదస్వామి దంపతుల ఆధ్వర్యంలో లంగర్‌హౌస్ వీధుల్లో మణికంఠులను ఊరేగించారు. లంగర్‌హౌస్ అంబేడ్కర్ గ్రౌండ్ వద్ద అయ్యప్ప మహాపడి పూజ కనుల పండువగా నిర్వహించారు. గణపతి హోమం తర్వాత చిన్నారి మణికంఠునికి ప్రత్యేక పంచామృతాభిషేకాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. స్వాములందరూ పేటతుళ్లి ఆడుతుండగా అయ్యప్పను లంగర్‌హౌస్ వీధుల్లో బ్యాండు, భజన పాటలతో వైభవంగా ఊరేగించారు. నరేందర్ స్వామి మాలాధార స్వాములకు, తరలివచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. గురుస్వాములు లింగారెడ్డి, నావెల్, గణేష్, సుశీల్, గోవింద్‌రాజ్ శ్రీనులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE

■ Kapra, Next to D-Mart Last Few 2 & 3 BHK Flats for RESALE ! Gated Community, Club House, Swimming Pool. No GST. Call: 7702226063 [H-788018]

PLOT FOR SALE

■ 605 గు॥ల ఫార్మ్ ల్యాండ్ 4 లక్షలు, ఫ్రీ రిజి॥ Dec31 మా॥ శ్రీగంధం, మలబార్, మొక్కలతో 12సం॥లలో కోటిపైగా ఆదాయం. నారాయణఖేడ్, సంగారెడ్డి ఫోన్: 9849768476 [HA-193294]

Services

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ మీ బంగారం మణప్పురం ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్న మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొన బడును.స్పాట్ క్యాష్. Ph : 9948912768 [H-193293]

PERSONAL CARE



CHANGE OF NAME

■ నేను అకాడి వెంకప్ప భీమప్ప S/o. భీమప్ప V అకాడి R/o. యాదవ్, బెల్గాం, కర్ణాటక రాష్ట్రం, "అకాడి వెంకప్ప భీమప్ప" మరియు "వెంకప్ప వి అకాడి" అనే రెండు పేర్లు రికార్డు ప్రయోజనాల కోసం ఒకే వ్యక్తి అని పేర్కొంది. [HA-07236]

■ I, Haritha Savalam W/o. Raja Savalam R/o. Flat No.207, Daffodil Block-B, RDB Coconut Gorve Apartments, High Tension Road, Mayuri Nagar, Miyapur, Changed my name to HARITHA GANTA for All purpose [H-788016]

■ I, Sabavath Aruna Bai D/o. Thirupal Naik R/o. Flat No.101, Subbha Lakshmi Enclave, Padma Nagar, Phase-1, Hyderabad, Telangana -500054 India have Changed my name to Kadiyam Aruna. [WB-30622]

OLD AGE HOME

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-788103]

Wanted

■ గరుడవేగ గ్రోసరి & డ్రై ఫ్రూట్స్ షాపులో సుచిత్ర నందు పనిచేయడానికి వర్కర్స్, డెలివరీ బాయ్స్ & లేడీ కంప్యూటర్ ఆపరేటర్ అర్జెంట్‌గా కావలెను. సంప్ర: 9963100439, 9908360630 [HA-1570]

■ అమీర్‌పేట్, బేగంపేట్‌లో సెక్యూరిటీ గార్డ్స్ 12 గం॥ డ్యూటీ. జీ: 13 వేలు & సెక్యూరిటీ సూపర్ వైజర్స్ 12 గం॥డ్యూటీ, జీ: 15 వేలు. సంప్ర: 7032086797, 9949830907 [H-788019]

■ సిట్టింగ్ జాబ్స్: రిసెప్షనిస్ట్, టెలికాలర్లు DTP టైపింగ్, యాంకర్లు హెల్పర్స్, డ్రైవర్లు, కలెక్షన్ బాయ్స్, సూ॥వైజర్, మేనేజర్లు, జీ: 15-20K, ఫ్రీ హాస్టల్ @ Ph: 9505261777 Sec-bad. [H-788161]

■ స్టార్ హోటల్స్, MNC కం॥లో సర్వీస్ బాయ్స్, హెల్పర్స్ సె॥గార్డ్స్, సూ॥వైజర్స్, డెలివరీబాయ్స్, ప్యాకింగ్ బాయ్స్/గర్ల్స్ కా॥ఫ్రీ రూం+మీల్స్ జీ॥ 15,000/- to 26,000/- ఫోన్ : 8978090704/ 8466882075 [H-793436]

■ వంట మనిషి కావలెను ప్రముఖ కాలేజీలో పనిచేయుటకు, జీతం: 15వేలు-30వేలు, నిజాంపేట్ రోడ్డు, JNTU దగ్గర ఫోన్ : 8500003437, 9502937699 [HA-30639]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం జీ: 18K ఫోన్ : 9640258899/ 9640468899 [H-793659]

■ ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్ లో వృద్ధులకు,పేషెంట్లకు సేవచేయుటకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కా॥. జీ: 16,000-25000/-రూం+భో॥ఫ్రీ. ఫోన్: 9390343765 [H-788104]

■ Wanted Office Executive (M/F), AutoCAD Operator for a Company at Addagutta. Exp. 2yrs Storekeeper at Patancheruvu. Ph: 7799180678 kotagiripraveenkumar5@gmail.com [HA-691]

■ Wanted Male and Female Non Teaching Staff in a reputed, Educational Organisation. Qualification Any inter / Degree, age limit :21 to 45years. working Location: Dilshuknagar, Hyderabad. Contact : 9246747481, 9100069434 [G-4864]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు | **జోన్ సెంటర్స్**

సాక్షి క్లాసిఫైడ్స్ — 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహిదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-3-1/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

సాక్షి — మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి. 9010221230 9010463222 9553955684